తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
25 జూన్ 2024
సంపుటి : 02
సంచిక : 22
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం





- గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ
- 140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా
- రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా
- విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి
- పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు

**తరంగాలు-న్యూఢిల్లీ**

వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠిన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా

-మిగతా 2 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు

- సుప్రీంను ఆశ్రయించే యోచనలో బిఆర్ఎస్

**హైదరాబాద్,**

ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఎమ్మెల్యేలు నిబంధనలు విరుద్ధంగా పార్టీ మారడంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంలో సవాల్ చేయాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి,

-మిగతా 2 లో



## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

- కార్యాక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి
- కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం
- తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ
- తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు
- రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన

**తరంగాలు-న్యూఢిల్లీ,**

18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు.

-మిగతా 2 లో




## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ


- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం
- విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్

**హైదరాబాద్,**

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఏడీ ముఖ్య

-మిగతా 2 లో

## రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ



- రోణ బూముల బదలాయింపులపై చర్చ
- ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి
- వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి
- మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ

**తరంగాలు-న్యూఢిల్లీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి.. వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలసి పలు అంశాలపై వినతిపత్రం అందచేశారు. హైదరాబాద్ నగరంలో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి రేవంత్ రెడ్డి రాజ్ నాథ్ సింగ్ వద్ద ప్రస్తావించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అన్ని భూములు రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో అక్కడి రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని చెప్పారు. రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలని వివరించారు. అలాగే, వరంగల్ లో ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు సహా ఇతర అంశాలను కూడా

-మిగతా 2 లో



## కేజ్రీవాల్‌కు సుప్రీంలో దక్కని ఊరట

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు మరోసారి షాక్ తగిలింది. ఆయన బెయిల్‌పై సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి ట్రయల్ కోర్టు తనకు మంజూరు చేసిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడంపై ఆయన సర్వోన్నత

-మిగతా 2 లో

## తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి



- విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి
- ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి

**న్యూఢిలీ**

రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్-ఘట్‌కేసర్ మధ్య రహదారి 40

-మిగతా 2 లో

## తమిళనాడు సారా మృతులపై మౌనమేల?



- కాంగ్రెస్ నేత ఖర్గేకు మంత్రి నడ్డా బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ,**

తమిళనాడులో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రజల మరణాలకు దారితీసిన కల్తీసారా దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నిస్తూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. తమిళనాడు కల్తీసారా దుర్ఘటన పూర్తిగా మానవ తప్పిదం వల్ల జరిగిన విషాదమని ఖర్గేకు రాసిన లేఖలో నడ్డా పేర్కొన్నారు. డిఎంకె సారథ్యంలోని అధికార ఇండియా కూటమికి, కల్తీసారా మాఫియాకు మధ్య బలమైన సంబంధాలు లేకుండా ఉండి ఉంటే 56 మంది ప్రాణాలు కాపాడి ఉండవచ్చని నడ్డా

-మిగతా 2 లో

# వికసిత్ భారత్ లక్ష్యంగా
## ముందుకు సాగుతాం

(మొదటి తరువాయి)

పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్లు పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ పక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

# లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

(మొదటి తరువాయి)

అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రోటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్ము ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు. అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ప్రసంగించ నున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులుకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.

# రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం రేవంత్ భేటీ

(మొదటి తరువాయి)

సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం కూడా ఇచ్చారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజఙప్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటుగా కొత్తగా ఎన్నికైన లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

(మొదటి తరువాయి)

శాతమే పూర్తయింది. ఈ విషయం మంత్రి వద్ద ప్రస్తావించగా.. రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్–ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ – విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ – ఘూట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ – హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు. రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలిని నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించడంతో పాటు.. హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియాను నియమించారు. ఆయనకు ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ, పర్యావరణ

శాఖల ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్‌ను నియమించడంతో పాటు టీపీటీఆర్‌ఐ డీజీగా ఆయనకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఇక పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవసేనను కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పశుసంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమించారు. ఆయనకు టీపీటీఆర్‌ఐ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేశారు. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని నియమించారు. దాసరి హరిచందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు

(మొదటి తరువాయి)

సంజయ్ కుమార్ తదితరులు పార్టీని వీడారు. ఈ క్రమంలో వీరిపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గులాబీ పార్టీ చెబుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటోంది. ఈనెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ జరిగింది. ప్రస్తుతం దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ వెళ్లనుంది.

# తమిళనాడు సారా మృతులపై మౌనమేల?

(మొదటి తరువాయి)

తెలిపారు. తమిళనాడులో గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన అత్యంత ఘోరమైన కల్తీసారా దుర్ఘటన అనంతరం కల్లకురిచిలోని కరుణపురం గ్రామంలో ఎగసిపడుతున్న చిత మంటలకు సంబంధించిన చిత్రాలను చూసి యావద్దేశ ఆత్మసాక్షి క్షోభించిందని నడ్డా పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాల జనాభా అధికంగా ఉన్న కరుణపురం పేదరికం, వివక్ష కారణంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఇంతటి ఘోర విపత్తు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస పార్టీ మౌన ముద్ర దాల్చడం తనను దిగ్భ్రాతికి గురిచేస్తోందని ఆయన ఖర్గేకు రాసిన లేఖలో పేర్కొన్నారు. తమిళనాడులో ఇటీవల జరిగిన కల్తీసారా దుర్ఘటనలో 56 మంది ప్రాణాలు కోల్పోగా 159 మంది ఆగసుపత్రి పాలయ్యారు. కొన్ని అంశాల విషయంలో తాము పార్టీలకతీతంగా వ్యవహరించాలని, ఎస్సి, ఎస్‌టి వర్గాల భద్రత, సంక్షేమం కూడా అందులో ఒకటని ఆయన అన్నారు. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించేలా తమిళనాడులోని డిఎంకె సారథ్యంలోని ఇండియా కూటమి ప్రభుత్వంఐ ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ఎస్ ముత్తుసామిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ఖర్గేను నడ్డా కోరారు. మృతుల కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని కూడా పెంచి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీంలో దక్కని ఊరట



(మొదటి తరువాయి)

న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 26న విచారించనున్నట్లు వెల్లడించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చే వరకూ వేచి చూడాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఆయనకు మళ్లీ నిరాశే ఎదురైంది.

# త్రుటిలో తప్పిన ప్రమాదం

## -ఓవర్ లోడుతో వెళ్తున్న బులోర ట్రాలీ హైవే పై డ్రైవర్ సడన్ బ్రేకు



**తరంగాలు న్యూస్ తొర్రూరు....**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో వరంగల్ టు ఖమ్మం రహదారిపై అన్నారం క్రాస్ రోడ్డు వద్ద ఓవర్ లోడుతో వెళ్తున్న బులోర ట్రాలీ డ్రైవర్ సడన్ గా బ్రేకు వేయగా ఓవర్ లోడు లో ఉన్న ఐరన్ రాడ్లు ఒకేసారిగా ముందుకు పడడం వల్ల రోడ్డు మొత్తం ట్రాఫిక్ జామ్ కావడంతో రవాణా చేస్తున్న ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజలకు హాని కలిగించేలా వారి ఇష్ట రాజ్యాంగ వాహనాల పై ఓవర్ లోడ్ వేసుకొని నిత్యం ప్రజలు రవాణా చేసే రహదారి గుంట నడుపుతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం గమనర్హం.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన కోళ్ల ఫారం బాధితులు

## -కోళ్ళ ఫారాన్ని రద్దు చేయించి తండాకు అండగా నిలబడతామన్న ఎమ్మెల్యే

**తరంగాలు న్యూస్ రాయపర్తి**

పన్యానాయక్ తండాకు పెద్ద సమస్యగా మారిన కోళ్ళ ఫారాన్ని రద్దు చేయండని యశస్విని రెడ్డి ని వేడుకున్న తండావాసులు. రాయపర్తి మండలంలోని పన్యానాయక్ తండావాసులు ఈరోజు తొర్రూరు కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని కలిసారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, గ్రామస్తులు, చుట్టూ ఉన్న రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న లెక్కచేయకుండా కోళ్ల ఫారం నిర్మిస్తున్నారని, దీని ద్వారా వైరస్లు ప్రబలి అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, కోళ్ళ ఫారం పూర్తిగా నిర్మాణం అయితే మా తండాలో మేము బ్రతకలేమని, మా పొలంలో మేము వ్యవసాయం చేసుకోవడం కూడా కష్టతరమవుతుందని వారన్నారు. ఎట్టి పరిస్థితులలో ఈ కోళ్ల ఫారాన్ని నిర్మించకూడదని దానిని వెంటనే రద్దు చేయాలని తండవాసులంతా



ఎమ్మెల్యే ని వేడుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందిస్తూ కోళ్ళ ఫారాలు ద్వారా దుర్గంధమైన వాసన వస్తుందని, నివాస గృహాలకు దగ్గరగా నిర్మించడం ఇంకా ప్రమాదమని, తండకు చాలా దగ్గరగా, అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ కోళ్లఫారాన్ని వెంటనే రద్దయ్యేలా చూస్తానని వారన్నారు. బంజారాలంటే తనకు చాలా గౌరవమని ఖచ్చితంగా ఈ కోళ్ళ ఫారం రద్దు చేయించి పన్యానాయక్ తండా వాసులకు అండగా నిలబడతానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాం, ఎంపీటీసీ క్రాంతి, గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, మాజీ ఎంపీటీసీ దేశిరాం, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నూనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్పతి నాయక్, నూనావత్ శంకర్ నాయక్, భూక్యా వేణుగోపాల్, భూక్యా బుచ్చన్న, మూడు బాలాజీ, భూక్యా జవహర్లాల్, భూక్యా వేణుగోపాల్, జాటోత్ రమేష్, భూక్యా సుగుణమ్మ, మాళోత్ లాలి, భూక్యా శారదా, భూక్యా లక్ష్మి, భూక్యా దస్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో లేకున్నా రిజిస్ట్రేషన్ లా?





## -కంప్యూటర్ ఆపరేటర్ చేత ధరణి రిజిస్ట్రేషన్లు.
## -ఎమ్మార్వో కోర్టు పనుల మీద కంప్యూటర్ ఆపరేటర్ ధరణి రిజిస్ట్రేషన్ ల మీద.
## - డివైస్లలో ధరణి రిజిస్ట్రేషన్ లాగిన్ ఎలా సాధ్యం?

**తరంగాలు న్యూస్ తొర్రూరు....**

తొర్రూర్ స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి తాహాసిల్దార్ కార్యాలయంలో రైతులు భూ రిజిస్ట్రేషన్ల కోసం బారులు తీరుతున్నారు. ఎమ్మార్వో వినోద్ కుమార్ ఆఫీసులో లేకున్నా కార్యాలయానికి రాకున్నా, సెలవులో ఉన్న ధరణి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా రిజిస్ట్రేషన్ లు జరుగుతున్నాయి. ఎమ్మార్వో వినోద్ కుమార్ కార్యాలయంలో లేకున్నా డిప్యూటీ తాహాసిల్దార్ కి ఇవ్వాల్సిన బాధ్యతలను కూడా విస్మరించి, నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా అన్ని తానే చెప్పినట్టే జరగాలి అన్నట్టు గుత్తాధిపత్యం ప్రదర్శిస్తున్నాడు.

**-ఎమ్మార్వో వినోద్ కుమార్ వ్యవహారం పట్ల మొదటినుండే అనుమానం.**

వినోద్ కుమార్ ఎంఆర్ఓ మొదటి నుండే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన వ్యక్తి. ఏ ఒక్క ప్రజా సంఘాలు గాని ఏదైనా సమస్యతో వచ్చిన ఆ సమస్యను చెబితే పేడచెవిన పెట్టి ఎగవేసే ధోరణితో సమస్యలను పక్కదారి పట్టించే వారు అని చర్చించుకుంటున్నారు. వారికి ఏదైనా కమిషన్లు అందితే తప్ప ఏ పనులు కూడా ముట్టుకోడన్నట్టు మండలంలో రైతులు గుసగుసలాడుతున్నారు. ఎమ్మార్వో వినోద్ కుమార్ సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వ్యక్తి కాదని రైతులు అభిప్రాయపడుతున్నారు.

**-ధరణి కంప్యూటర్ ఆపరేటర్ ఏ బాస్.**

రైతులు క్రయవిక్రయ భూ రిజిస్ట్రేషన్ల కోసం ఎమ్మార్వో కార్యాలయంలోకి వచ్చిన రైతులు కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా ఎమ్మార్వో లేకుండానే ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.ఎమ్మార్వో ప్రమేయం లోనే నిజా నిజాలు తెలుసుకుని ధరణి రిజిస్ట్రేషన్లు చేయాలి కానీ దానికి విరుద్ధంగా ఎమ్మార్వో లేకున్నా ధరణి కంప్యూటర్ ఆపరేటరే అన్ని తానై రిజిస్ట్రేషన్లు జరపడం అనుమానానికి తావిస్తోంది. తహసిల్దార్ రాకున్నా ఎక్కడో ఉండి తహసిల్దార్ దగ్గర ల్యాప్టాప్ లో లాగిన్ చేసుకొని కార్యాలయంలో ధరణి కంప్యూటర్ ఆపరేటర్ ఒక్కడే ఉండి రిజిస్ట్రేషన్లు చేస్తున్నాడు. ఈ రకమైన రిజిస్ట్రేషన్లు ఎందుకు చేస్తున్నారు అని కంప్యూటర్ ఆపరేటర్ నీ వివరణ కోరితే ఎమ్మార్వో ఉదయాన్నే కార్యాలయానికి వచ్చి లాగిన్ అయ్యాడని, తదనంతరం ఎమ్మార్వో అవసరం లేదని మళ్లీ



సాయంత్రానికి వస్తారని రిజిస్ట్రేషన్లు అయిపోతాయని బదులిచ్చారు. ఎమ్మార్వో మరియు ధరణి ఆపరేటర్ మీద చర్యలు తీసుకోవాలి-ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి నాయకుడు సురేష్ బాబు డిమాండ్.

కాసుల కోసం కక్కుర్తి పడి ఎమ్మార్వో మరియు ధరణి ఆపరేటర్లు ఇద్దరు కలిసి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయడం సిగ్గుచేటూ.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మార్వో లేకున్నా రిజిస్ట్రేషన్లు ధరణి ఆపరేటర్ ఎలా చేస్తారని దీనిపై విచారణ జరిపించాలని సురేష్ బాబు డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్,స్టేషనరీ పేరుతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి..




**తరంగాలు న్యూస్ తొర్రూర్...**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న ఫీజల దోపిడీ ని నియంత్రించాలని, బుక్స్, స్టేషనరీ, యూనిఫాం పేరుతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, స్కూల్ బస్సుల్లో సీట్ల సామర్థ్యం మించి విద్యార్థుల ను కుక్కి ఎక్కిస్తూ విద్యార్థుల ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా ఏబీవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులతో పాటుగా బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతున్నారు అని, తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పట్ల సరియైన విధానాలు అవలంభించక పోవడం, కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలు కు అనుకూలంగా వ్యవహరించడం కారణంగా పేద, మద్యతరగతి మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మహేందర్, సందీప్,రవి,వినయ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ని కలిసిన

## - ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు ప్రతినిధి/హైదారాబాద్**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఢిల్లీలోని సీఎం నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ ఎంపీగా అఖండ విజయం సాధించి మొదటి సారి పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతూ ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేయనున్న డాక్టర్ కడియం కావ్య కి సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ దీపాదాస్ మున్షి శుభాకాంక్షలు తెలిపారు.

# తొర్రూరు పెద్ద చెరువు డిజిటల్ సర్వే చేయాలి.

## -డిప్యూటీ తాహాసిల్దార్ కు మెమోరాండం అందజేత.
## -ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలి.

**తరంగాలు న్యూస్ తొర్రూర్...**

నిజం కాలం నాటి ఎంతో చరిత్ర కలిగినటువంటి తొర్రూరు పెద్ద చెరువు రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని తక్షణమే డిజిటల్ సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య కి ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు అరుణ్ కుమార్ లో కలిసే మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతమంది కబ్జాదారులు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని



అక్రమంగా ప్లాట్లు చేసుకొని వాటిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకున్నారు అని చెరువులో ఇండ్లు కట్టుకున్న ఇండ్లకు కూడా ఇంటి నెంబర్లు ఇవ్వడం అనేది అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వేరే సర్వే నెంబర్లను చెరువు శిఖం భూమికి అటాచ్ చేస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని అన్నారు. అధికార యంత్రంగం మరియు ఎమ్మెల్యే తక్షణమే దీనిపై స్పందించి చెరువు భూములను కాపాడాలని ద్వారా డిజిటల్ సర్వే చేసి అన్యాక్రాంతానికి గురైన భూములను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తరంగాలు న్యూస్ తొర్రూరు**

తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలో లయన్స్ క్లబ్ వారిచే ప్రతిష్టాత్మకంగా నిర్మించబడి నిర్వహించబడుతున్న హరిహర ముక్తి ధామంలో అదనపు వసతులు మరియు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మశాన వాటికలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా పరిష్కారం చేస్తామన్నారు.ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మీనరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంజి విజయపాల్ రెడ్డి,కార్యదర్శి పేరుమాండ్ల రమేష్, కోశాధికారి తాటికొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్,కర్నె నాగజ్యోతి నాగరాజు,నర్మెట గజానంద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ప్రచార సభ సెక్రెటరీ నాందేవ్ ను కలిసిన ఎం.ఎ సమద్



**తరంగాలు/నాంపల్లి, హైదరాబాద్.**

హిందీ ప్రచార సభ హైదరాబాద్ లో హిందీ ప్రచార సభ సెక్రెటరీ నాందేవ్ ను వరంగల్ కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన కేంద్ర వ్యవస్థాపక్ ఎం.ఎ సమద్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి హిందీ పుస్తకం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో హిందీని బోధించే విభిన్న సామర్థ్యం కలిగిన హిందీ ఉపాధ్యాయుడు. సిద్ధం చేసిన పాఠాల్లో ముఖ్యమైన సాంస్కృతిక అంశాలను చేర్చడంలో ప్రవీణుడు. విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయడం మరియు సాధించగల లక్ష్యాలను నిర్దేశించడంలో నైపుణ్యం. హిందీ ప్రచారక్ శిక్షణను పూర్తి చేసాను మరియు వివిధ రంగాలలో హిందీ ఉపాధ్యాయునిగా 16 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నారని తెలిపారు. ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య." ఒక నెల్సన్ మండేలా అన్నారుద

### రైతు రుణ మాఫీ హామీకి ఆమోదం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో సోమవారం రోజు వరంగల్ రైతు డిక్లరేషన్ సమావేశంలో రైతులకు ఏక కాలంలో పంట రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి తన సహచర క్యాబినెట్ మంత్రుల సహకారంతో రైతులు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు రుణ మాఫీ ఏక కాలంలో వచ్చే ఆగస్టు 15 లోపు మాఫీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాల అభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు.

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

**-సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, కొమ్ము దేవేందర్**

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీ మున్సిపల్ కార్మికుల వినతి.**



**తరంగాలు న్యూస్ తొర్రూర్....**

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్ల%శ్% అశోక్, కొమ్ము దేవేందర్ లు కోరారు, తొర్రూర్ మున్సిపాలిటీలో సిఐటియు అనుబంధ సంఘం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటి జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లను యధావిధిగా బిల్ కలెక్టర్ గా వసూళ్లలో నియమించాలని ఎమ్మెల్యే ను కోరారు.అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సి లో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60 %డ% 63 లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ ను ఆదేశించాలని వారు తెలిపినారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినందున ఎమ్మెల్యే స్పందిస్తూ, మా సమస్యలన్నీ సంపూర్ణంగా విని మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్. మున్సిపల్ వర్కర్స్నాయకులు అర్వపల్లి వెంకన్న, రాజశేఖర్, శ్రీరామ్, నరసయ్య, సోమక్క, చంద్రమ్మ, యాకమ్మ, రమ,ఎలేంద్ర, స్వరూప, రాధా, చినబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికుల సమస్యలపై 26న కలెక్టరేట్ ధర్నా**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారిని తక్షణం పర్మనెంట్ చేయాలని, అంతవరకు వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ నుండి కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్,కాంపెల్లి శ్రీనివాస్ లు కోరారు.

## ఫిట్ నెస్ లేని బస్సులు నడుపుతున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యల పై కేసులు నమోదు చేయాలి

**-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీవో ఎండి.గౌస్ పాషా కి వినతిపత్రం**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**



**తరంగాలు న్యూస్,- మహబూబాబాద్**

ఫిట్ నెస్ లేని బస్సులు నడుపూతు,,విద్యర్దుల ప్రాణాలతో చలాగాట ఆడుతున్న ప్రవేట్,కార్పొరేట్ పాఠశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆర్టీవో యం.డి గౌస్ పాషా గారికి వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. చాలా పాఠశాలలు వారు నడిపే బస్సు డ్రైవర్లకు లైసెన్స్ లేకున్న నడుపుతున్నారని అన్నారు..దానితో పాటు చాలా పాఠశాలలు డబ్బు మీద ఆశతో కెపసిటి కి మించి విద్యర్దులను ఎక్కిస్తూ,,విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారు..బస్సులు శిదిలావస్థకు చేరిన వాటిని మరమత్తులు చేయకున్న ఉపయోగిస్తున్నారని అన్నారు.. జిల్లాలో చాలా పాఠశాలలా బస్సులు ఇలాగే ఉన్న రహణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు అన్నారు.. ఇది ఇలానే జరుగుతే జిల్లాలో బస్సులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది అన్నారు...ఫిట్ నెస్ లేని బస్సుల పై కేసులు నమోదు చేయకుండా ఉంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చారించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,వీరెందర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చే కార్యక్రమం ఈ ప్రజావాణి

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ వేములపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాల్గొని మండల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని హైదారాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే.. అలాగే గతంలో ఈ ప్రజావాణి కార్యక్రమం వారంలో ఒకరోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించేవారు .. కానీ ప్రజలు అక్కడివరకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారు అనే ఉద్దేశంతో ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండేలా మన మండల కార్యాలయంలోనే ప్రతీ సోమవారం మండల స్థాయి ఉన్నత అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు ,కావున ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాము .అలాగే అధికారులు కూడా దరఖాస్తులు స్వీకరించిన వెంటనే వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ... ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఎంపీడీవో, మండల ఉన్నత అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సత్తయ్య భౌతిక దేహానికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు నివాళి...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

ఐనవోలు మండలం లింగామోరిగూడెం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు సత్తయ్య తాటిచెట్టు ఎక్కి గుండెపోటు తో చెట్టు పైనే ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మృతుని భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుమారులు రాజేష్, మజ్నులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తాడిచెట్టు పైన మరణించిన సత్తయ్య గౌడ్ ని ధైర్య సాహసంతో చెట్టు పైనుంచి కిందకి తీసిన ఎం.డి గుల్పాషా ని ఎమ్మెల్యే సన్మానించారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మాజీ జడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్,మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మాజీ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు ఎలీషా, కంటెస్టెంట్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బొలిపెల్లి మధు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్వేగ్ రెడ్డి, రాకేష్ రెడ్డి, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఖమ్మం కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా

**-జీవో నెంబర్ 10 రద్దు చేయాలి**
**-కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
**-ఏఐటియుసీ డిమాండ్**




**తరంగాలు/ఖమ్మం/అర్బన్ ప్రతినిధి ఖమ్మం**

కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు ఆయాలకు అరకొరగా రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్10ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్.సీతామహాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి అసోసియేషన్ రాష్ట్ర పిలుపుమేరకు ఖమ్మం కలెక్టరేట్ ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ధర్నా జరిగింది ఈ ధర్నాలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు గత సంవత్సరం టిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు లక్ష రూపాయలు ,50,000 చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ జీవో నెంబర్ 10 విడుదల చేశారు ఈ జీవో వల్ల అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తీవ్రంగా నష్టపోతున్నామని భావించి రాష్ట్రంలో సెప్టెంబరు 11వ తేదీ నుండి 24 రోజులు సమ్మె నిర్వహించారు ఈ సమ్మె సందర్భంగా ఆనాటి ఆర్థిక మంత్రి హరీష్ రావు యూనియన్లతో చర్చలు జరిపి అంగన్వాడీ టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారు అలాగే సమ్మె కాలపు వేతనాలు కూడా చెల్లిస్తామని చెప్పారు కానీ ఆచరణకు నోచుకోలేదు సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడి సమ్మె శిబిరాలను సందర్శించారు అంగన్వాడి టీచర్ల ఆయాల డిమాండ్లు న్యాయ సమతమైనవని తామ అధికారంలోకి వస్తే అవన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీల అమలు చేయడానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు. ఏ జీవో నెంబర్ 10 24వలన నష్టపోతున్నామని 24 రోజుల సమ్మె చేశారో అదే జీవోను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఇప్పటికే అస్సాం, గోవా లాంటి రాష్ట్రాల్లో అంగన్వాడీ టీచర్ కు ఆరు లక్షలు, ఆయాకు మూడు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తున్నారు ఆ రాష్ట్రాల్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఇవే కాకుండా అంగన్వాడీ టీచర్లు ఆయాలు క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివిధ డిపార్ట్మెంట్ల పని అంగన్వాడి వర్కర్లతో చేయించడం వలన ఫ్రీ స్కూల్ పిల్లల హాజరు తగ్గిపోతుందని ప్రైవేటు కాన్వెంట్లు పుట్టగొడుగుల్లా వీధికి ఒకటి వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ప్రైవేట్ కాన్వెంట్ల వలన అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు ప్రైవేట్ కాన్వెంట్లకు వెళ్తున్నారని దీనివలన అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆదవేదన వ్యక్తం చేశారు.నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వకుండా ఆన్లైన్ వర్క్ చేయమని ప్రభుత్వాం నుండి వత్తడి వస్తుందని ఈ ఒత్తిడి వలన అధికారులతో సహా అంగన్వాడీ కార్యకర్తలు ఫోన్లు పని చేయకపోవడం వలన ఆన్లైన్ వర్క్ చేయలేకపోతున్నారని నాణ్యమైన ఫైవ్ జి ఫోన్లు అందించి యాప్ లు తగ్గించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు వేతనాలు నెల నెల వేయకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అంగన్వాడి కార్యకర్తలకు ఆయాలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల ముందు అంగన్వాడీలకు 18000/ వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టారో దానిని అమలు చేయాలని అన్నారు. బిఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని అన్నారు. అనంతరం జెసికి నాయకత్వం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.విజయ కుమారి, ఎస్ కె. హస్నాబీ, సునీత, శ్రీదేవి, మరియమ్మ, శివరంజని, ఆదిలక్ష్మి, ఝూన్సీ మాలోతులక్ష్మి, రేవతి, శివ జ్యోతి, గిరిజ, కే.లక్ష్మి ఖమ్మం అర్బన్ ఖమ్మం రూరల్ కామేపల్లి ప్రాజెక్టుల నుండి ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

# టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరికి వినతిపత్రం

**-పే స్కేల్ సమస్యను వివరించిన రాష్ట్ర,జిల్లా జెఎసి నేతలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఉపాధిహామీ పథకంలో గత 18 సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టిజిఓస్) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావుని రాష్ట్ర జేఏసీ చైర్మన్ లింగన్న, ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ కోటయ్యల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.జెఎసి నేతలు వివరణ ఇస్తూ.. ఉపాధి హామీ పథకంలో 18 ఏళ్లుగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ఉపాధిని కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలు పెంచడంలో ముందున్నారని, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉపాధి కల్పిస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పించారని తెలిపారు.ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ ఉద్యోగుల పే స్కేల్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి మరియు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పే స్కేల్ సమస్య సాధన దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నేతలు మోహన్ రావు, వెంకటరామిరెడ్డి, విజయ్, జిల్లా జేఏసీ నేతలు సంతోష్ కుమార్, దావాల.వెంకటేశ్వర్లు(సిఎం), పి.మనోహర్ రావు,అప్పారావు,విజయ్, డేవిడ్ రాజు,శ్రీ రాణి, నాగరాజు ,లక్ష్మీనారాయణ, అనురాధ,శ్రీను ,శేషగిరిరావు, రవి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తు లను తొరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ జి వి. జితేష్.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**-ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు కొన్ని :**

గుండాల మండలం కాచన పల్లి గ్రామానికి చెందిన కుంజ. వెంకయ్య కాచన పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 55/18 లోగల వ్యవసాయ భూమి తనకు అప్పగించవలనని, జడ్జిమెంట్లు వచ్చాయని దీని విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ గుండాల తహసిల్దారుకు ఎండార్స్ చేశారు... ములకలపల్లి మండలం పొగళ్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధి తాళ్లపాయి పంచాయతీ బూర్గు కోయ గుంపు గ్రామంలో 17 మంది రైతులకు గత 40 సంవత్సరాల క్రితం ఫైనల్ పట్టాలు ఇచ్చారు. వీటిని సర్వే నెంబరు 300/1/1 గతంలో సర్వే చేసి కొంతమందికి పట్టాలిచ్చారు. మిగతా వారికి సర్వే చేయలేదు. తాజాగా ఇక్కడ శాటిలైట్ సర్వే నిర్వహించగా ఫారెస్ట్ పట్టా అని చూపిస్తుంది. మళ్లీ సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని పలువురు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. దీని విషయంలో ములకలపల్లి తహసిల్దార్ కు ఎండార్స్ చేశారు..షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులుగా పరిగణించి వారికి జీతభత్యాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కు పలువురు వినతిపత్రం అందజేశారు. దీని విషయంలో కలెక్టర్ పరిశీలించి జిల్లా పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు... చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలు, దుకాణదారులు స్థానిక స్టేట్ బ్యాంకు ముందు నుంచి వెళ్లేందుకు దారి లేకుండా స్థానిక వ్యక్తి అక్రమంగా ఆక్రమణ చేశాడని దీని విషయంలో చర్యలు తీసుకోవాలని పలువురు ఫిర్యాదు చేయగా, విచారణ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు..బూర్గంపాడు కు చెందిన షేక్ రజబలి. రెవిన్యూ శివారు సర్వేనెంబర్ 196/అ,196/ ఆ, 3-12 గుంటల భూమి ఇనాంగా ఇచ్చినారు. ఈ భూమి విషయంలో తాను గతంలో కౌలుకు ఇవ్వగా ,ఆ భూమి అన్యాక్రాంతమై ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా బూర్గంపాడు తాహసిల్దార్ కి ఎండార్స్ చేశారు.. జూలూరుపాడు గ్రామం నివాసి షేక్ రహీం మున్నీ. వయసు 58 సంవత్సరాలు. భర్తకు గుండె ఆపరేషన్ అయి ఏడు సంవత్సరాలు అయింది. ఈ నేపథ్యంలో కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా స్వీపర్ గా పనిచేసే అవకాశం కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు..విద్యానగర్ కాలనీ సర్వేనెంబర్ 161/5 లో గల స్థలం వివాదం కలెక్టర్ కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా అక్రమంగా ఒకరు షెడ్డు నిర్మించి ఉన్నారని దాని విషయంలో న్యాయం చేయాలని కోటా శివశంకర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ పరిశీలించి లీగల్ సెల్ కు ఎండార్స్ చేశారు... ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మధు, దామోదర్ రావు,జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం



యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ ఆఫీస్ లో వర్షాకాలం ప్రారంభమైన వేల అన్ని విభాగాల పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు,వీధి దీపాల ఇన్చార్జిలు మరియు వార్డ్ ఆఫీసర్లతో మీటింగ్ నిర్వహించిన యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్. చిన్నపిల్లలు వృద్ధులు మహిళలకు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మరియు డయేరియా మరియు మొదలగు వ్యాధులు తొందరగా సోకుతాయి కాబట్టి యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్ మరియు కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ,శానిటేషన్ ఇంచార్జ్ కిరణ్ బాబుతో వాటర్ ఇంచార్జు అంబేద్కర్ కి,ఎలక్ట్రికల్ వాళ్లకు మరియు ప్రతి ఒక్క వార్డ్ ఆఫీసర్ కు ఈ వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధ్యన్ని చక్కగా నిర్వహించాలని మరియు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని వర్షాకాలంలో కరెంట్ అంతరాయాలు ఉంటాయి కాబట్టి లైటింగ్ చక్కగా నిర్వహించాలని ఈ సమీక్ష సమావేశంలో పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన యువజన కాంగ్రెస్

**తరంగాలు ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో సోమవారం రోజు వరంగల్ రైతు డిక్లరేషన్ సమావేశంలో రైతులకు ఏక కాలంలో పంట రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తన సహచర క్యాబినెట్ మంత్రుల సహకారంతో రైతులు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు రుణ మాఫీ ఏక కాలంలో ఆగస్టు 15 లోపు మాఫీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాల అభిషేకం చేసిన మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పైళ్ళ దామోదర్ రెడ్డి, కానుకుంట్ల యాదగిరి, చిత్తర్ల అనిల్, తొండల అనిల్, కాంగ్రెసు గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ ,కార్యకర్తలు పాల్గొని పాలాభిషేకం చేశారు.

## నేడు రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



ఖమ్మం ఎంపీ గా రామసహాయం రఘు రాం రెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి..భారీ మెజారిటీ సాధించి, రాష్ట్ర%శ%లోనే రెండో స్థానంలో నిలిచి న విషయం విదితమే. తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తెలంగాణ ఎంపీల తరపున హాజరయ్యేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు ఢిల్లీ చేరుకున్నారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు ముఖ్య నాయకులు కూడా తరలివెళ్లారు.

## గోలిగూడెంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎంతో లబ్ధి చేరుతుందని రేవంత్ రెడ్డికి జేజేలు పలికారు.ఈ కార్యక్రమంలో గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు,కాసర్ల నరసింహారెడ్డి,కొంతం తిరుమల్ రెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి,పడమటి బుచ్చిరెడ్డి,మన్నెం రామ్ రెడ్డి,మన్నెం యాదిరెడ్డి కాసర్ల లక్ష్మారెడ్డి,కంచి సత్తయ్య,రామిడి రామచంద్రారెడ్డి, కొమురెల్లి జ్యోతి, మన్నెం పుష్పమ్మ,కంచి పెంటమ్మ,కాసర్ల రాములమ్మ, కాసర్ల కలమ్మ,కంచి అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-సిఎం కార్యాలయం నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి:**
**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తరంగాలు న్యూస్ -మహబూబాబాద్**
గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో (173 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులలో పెన్షన్,ధరణి,తదితర సంబంధిత సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, dwo వర లక్ష్మి, సంబంధిత జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ని కలిసిన గండ్ర దంపతులు...



**తరంగాలు /భూపాలపల్లి:**
ఎర్రవల్లి లోని ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ,భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు.

## అధిక ఫీజుల వసులు నియంత్రించాలి



**తరంగాలు న్యూస్ -డోర్నకల్**
డోర్నకల్ పట్టణ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు, పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చెయడాన్ని నియంత్రించాలని కాంగ్రెస్ నాయకులు దాసరి నాని యాదవ్, జక్కుల సురేష్ యాదవ్, మహేష్,సందీప్, ఇర్ఫాన్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. డోర్నకల్ పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు పేద విద్యార్థుల నుంచి అధిక స్కూల్ ఫీజు, పుస్తకాల ఫీజు ట్రాన్స్పోటేషన్ ఫీజు అంటూ అధిక ఫీజులు వసులు చేస్తున్నారన్నారు. పుస్తకాల ఫీజులు చెల్లించటం విద్యార్థులు తల్లిదండ్రులకు భారంగా మారి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్య హక్కు చట్టం 2009 ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా సీటు కేటాయింపు నిబంధనలు పాటించడం లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తిరస్కరించి ఇష్టారాజ్యంగా వివరిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి స్కూల్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల రక్తం తాగుతున్న స్కూల్ విద్యాసంస్థలు

**-పర్మిషన్ లేని చౌటుప్పల్ శ్రీ చైతన్య స్కూల్ ను సీజ్ చేసిన అధికారులు.**
**-పల్లగొర్ల మోడీ రాందేవ్ బాబా**



**తరంగాలు ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్లో,విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతోచెలగాటలాడుతున్నవిద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు బీసీ సంఘం నాయకులు చౌటుప్పల్ టౌన్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కు పర్మిషన్ లేకుండా బుక్కుల అమ్ముతూ క్లాసులునిర్వహిస్తున్నారు,అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచెల్లి 10000 వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఈ విషయాన్ని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలుసుకొని పర్మిషన్ లేకుండా బుక్కులు ఎలా అమ్ముతున్నారని అడుగుతే శ్రీ చైతన్య విద్యాసంస్థల మనుషులు బిసి సంఘం నాయకులకు పై విద్యార్థిల తల్లిదండ్రులపై దాడికి దిగడంతో ఘర్షణ వాతావరణం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు వారిలో విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ బీసీ విద్యార్థి సంఘం మహిళ స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకుపోయారు. డిఇఓనారాయణరెడ్డికి బీసీ సంఘం విషయం తెలియజేస్తే ఎం ఈ ఓ నాగేశ్వర్ రెడ్డి గారిని పంపి శ్రీ చైతన్య స్కూల్ కు సీల్ విధించడం జరిగింది. బీసీ సంఘం నాయకులుమాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు,బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడెన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు పేదల సొమ్మును 2005 ఫీజు నియంత్రణ చట్ట అమలులో ఉన్న అవన్నీపట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం మహిళా స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నాగరాజుముదిరాజ్ ,సురేందర్, విష్ణుమూర్తి,మల్లేశ్వరి,మానస,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం

**-అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై మహేందర్ లాల్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంట గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో సోమవారం రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు వలిగొండ ఎస్సై డి మహేందర్ విద్యార్థులకు డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన. కల్పించారు. విద్యార్థులకు సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్,డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్,మాట్లాడుతూ సైబర్ నేరాల పై విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఫోన్లో ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దని,డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగాఉండాలన్నారు,చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కష్టపడిచదవాలన్నారు. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు. సెల్ ఫోన్లు,టీవీలకు బానిస కావద్దన్నారు. సైబర్ నేరాలపట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,టీచర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం...






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీ నీ వెంటనే విడుదల చేయాలని నాంపల్లి టియస్పియసి వద్ద నిరసన తెలియజేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలుపుతున్న బిజెవైయం రాష్ట్ర నాయకులపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమం చేయడానికి వెళుతున్న జిల్లా అధ్యక్షులు వంగూరు రాఖి మరియు యువమోర్చా నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ కు తరలించడం జరిగింది. దానికి నిరసనగా యువమోర్చా కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తంచేసి బయటాయించి వారిని వెంటనే విడుదల చేయాలని బస్టాండ్ వద్ద గల సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బిజెవైయం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి ఆద్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెవైయం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి మాట్లాడుతూ గ్రూప్ 1 ఉద్యోగలలో మెయిన్స్ కు 1:100. క్వాలిఫై చేయాలి.గ్రూప్ 2, 3, ఉద్యోగలలో అదనంగా పోస్టు పించాలి, అదే విదంగా 25 వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్సిని ప్రకటించాలి. జాబ్ క్యాలెండర్ ను రిలీజ్ చేయాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాడుతో నిరుద్యోగుల కి బంగారు భవిష్యతు ఉంటదనుకుంటే గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయం జిల్లాల పేర్లు ఎమ్మెల్యే ల జీతాలు మార్పు చెందుతున్నాయి. కాని, ఉద్యమాలు చేసి రాష్ట్రం కోసం అత్మబలిదానం చేసిన నిరుద్యోగులకు ఎలాంటి జీవితంలో మారిందిలేదు. నోటిపికేషన్ లేక వయిస్సు పరిమితిని కోల్పతు మనో ఆవేదన కు గురి అయితున్నరు దానితో రాష్ట్ర ప్రభుత్వంన్ని బిజెవైయం జిల్లా పక్షన డిమాండ్ చేసున్నము. నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్న బిజెవైయం జిల్లా నాయకుల ను అరెస్టు చేయడం " సిగ్గ చేటు అన్నారు. ఈ అరెస్టులతో మా ఉద్యమంన్ని ఆపలేరు అని బిజెవైయం నిరుద్యోగుల పక్ష పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం రాష్ట్ర అధికార ప్రతినిది చిత్రంచర్ల అభిలాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా సిగ్గుచేటు, రాష్ట్ర భవిష్యత్తును మార్చే విద్యకు మంత్రి లేదు కానీ రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మద్యానికి మాత్రం మంత్రి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. పక్క పార్టీ ఎమ్మెల్యేల చేరికలపై ఉన్న శ్రద్ధ రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ పాఠశాల బలోపేతం పై లేదు, జిల్లా నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అరెస్టును ఖండిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శులు సంగపాక రాంబాబు, పెదమాం భరత్, జిల్లా ఉపాధ్యక్షులు ముంత సైదులు, నేరెళ్ల అజయ్, జిల్లా కార్యదర్శి భరత్, అదికార ప్రతినిధి, కానుగు గోపి, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి, పట్టణ ఉపాధ్యక్షులు చిట్యాల గోపిరెడ్డి, పట్టణ కార్యదర్శి వంశీ, అనిల్, కానుగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


# గంజాయి ముఠా అరెస్ట్

**తరంగాలు-కుత్బుల్లాపూర్**
విశ్వసనీయ సమాచారం మేరకు బాచుపల్లి ఎక్స్ రోడ్డులో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 80 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు దాని విలువ 22 లక్షల వరకు ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ జీవన్ కిరణ్ వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు పోలీసులు పేర్కొన్నారు.



# భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న తుమ్మలపల్లి సావిత్రి

**-మాకు న్యాయం చేయాలని ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించిన బాధితులు**
**-అక్రమ రిజిస్ట్రేషన్ ఖండించిన తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షులు (డి) నరాల సత్యనారాయణ**







**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం, గోపవరం గ్రామంలో భూ ఆక్రమణను టిఆర్ఎస్(డి) పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూ ఆక్రమణను ఖండించారు.కొనిజర్ల మండలం , గోపవరం గ్రామానికి చెందిన గుర్రం సత్యం, చంద్రమ్మ దంపతులకు 4గురు కుమారులు, ఒక్క కుమార్తె. ఇద్దరు కుమారులు చనిపోయారు.గుర్రం రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఆడబిడ్డ తుమ్మలపల్లి సావిత్రి బ్రతికే ఉన్నారు.గుర్రం రామకృష్ణ తల్లి గుర్రం చంద్రమ్మ (వైఫ్/ఆఫ్) గుర్రం సత్యం. మొత్తం భూమి 3.20 (మూడు ఎకరాల 20 కుంటలు). సర్వే నెంబర్ 60/2. దీనిలో (1) ఎకరము 20 కుంటలు చిన్న కుమారుని పేరు వెంకటేశ్వర్లు పై రిజిస్టర్ అయింది. మిగిలిన రెండు ఎకరాల భూమిని , గుర్రం రామకృష్ణ తల్లి గుర్రం చంద్రమ్మ మతిస్థిమితం లేకుండా ఉన్నప్పుడు ఆ రెండు ఎకరాల భూమిని కుమారుల సంతకం లేకుండా తన చెల్లెలు తుమ్మలపల్లి సావిత్రి అక్రమంగా ఫోర్జరీ సంతకం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నది . సోదరుల సంతకాలు లేకుండా తన సోదరి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.తుమ్మలపల్లి సావిత్రి తన కొడుకు నరేష్ కలిసి గుర్రం రామకృష్ణ మతిస్థిమితం లేని తల్లిని ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి సోదరుల సంతకం లేకుండా అక్రమ మార్గంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం పెద్ద క్రిమినల్ కేసుగా భావిస్తున్నామని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు.గుర్రం సత్యం పహానీకస్తులలో తన నలుగురు కుమారులు పేర్లు మాత్రమే చెప్పారు గానీ ఎక్కడా తుమ్మలపల్లి సావిత్రి పేరు చెప్పలేదు.ఎప్పుడో పెండ్లయి అత్తగారింటికి వెళ్లిపోయిన తుమ్మల సావిత్రి మతిస్థిమితం లేని తల్లిని దొంగతనంగా తీసుకొని పోయి ఎమ్మార్వో తో కుమ్మక్కయి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు . తుమ్మలపల్లి సావిత్రి తన పేరు మీద దొంగతనంగా అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తన అన్న అయిన గుర్రం రామకృష్ణ పేరు మీద రెండు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించకపోతే ఆదివాసీ మహిళలతో ఇంటిని ముట్టడించడమే కాకుండా, ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసి ప్రభుత్వం చేత ఆ రెండు ఎకరాల భూమిని గుర్రం రామకృష్ణ కు స్వాధీనం చేయించేవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తన తండ్రి గుర్రం రామకృష్ణ తరుపున పెద్ద కుమార్తె వెంకటరమణ , చిన్న కుమార్తె రాయల సంధ్య, పెద్దల్లుడు దొడ్డపనేని నాగేశ్వరావు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు నామ శుభాకాంక్షలు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నియమించడం పట్ల పార్టీ మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి,అభినందించి, శుభా కాంక్షలు తెలియజేశారు. కసీఆర్ ఆశీస్సులతో ఇటీవలే రెండో సారి రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమేనని, బీసీ వర్గానికి చెందిన రవిచంద్రను.. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం అభిన్సందనీయమని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర విభజన సమస్యలు, రాష్ట్రానికి రావా ల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధనకు గతంలో లోక్ సభ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి, క్రియా శీలక పాత్ర పోషించారని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ లోపల, బయట రాష్ట్ర సమస్య లపై విభిన్నమైన రీతిలో పోరా డిన నాయకుడని, అందుకే తాను రెండోసారి కూడా ఆయన్ని రాజ్యసభ కు పంపిం చాలని కేసీఆర్ ను కోరడం జరిగిన సంగతిని గుర్తు చేశారు. భవిష్యత్ లో వద్దిరాజు రవి చంద్ర డిప్యూటీ లీడర్ గా మరిం త చైతన్యవంతమైన పాత్ర పోషిస్తారని నామ నాగేశ్వర రావు ఆకాంక్షించారు. రామచంద్రయ్య మృతికి నామ సంతాపం మణుగూరు ప్రాంతానికి చెందిన డోలు వాయిద్య జానపద కళాకారుడు , పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళు ర్పించారు.జానపద కళల్లో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.వన దేవతల చరిత్రను ప్రజలకు వివరించడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను కాపాడారని అన్నారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.

# కాంగ్రెస్ అంటేనే రైతుల పార్టీ

**-రైతు రుణమాఫీ పై ఏకగ్రీవ ఆమోదం పట్ల హర్షం..**
**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షులు రేపాక రాజేందర్...**



**తరంగాలు/ భూపాలపల్లి ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ ,రైతుల పక్షపాతి అని ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీ పై క్యాబినెట్లో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నిరూపించుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. రైతు పంట రుణమాఫీ పై మంత్రి మండలి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపక రాజేందర్ ఆధ్వర్యంలో సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ,గత ప్రభుత్వ హయాంలో విడుదల వారీగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.గతంలో కూడా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ ,అట్రాసిటీ విభాగం వైస్ చైర్మన్ దూడపాక శంకర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్, వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, యూత్ నాయకులు పోశాల మహేష్, సమీర్, మండల సీనియర్ నాయకులు నేరెళ్ల రాజు, ఎండి జాని,మామిడి నరసింహస్వామి,గంధం ఓధాకర్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రామగిరి సంపత్, బొట్ల శ్రీనివాస్, నారాగాని శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి భౌతిక దేహానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని నివాళి

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**



ఐనవోలు మండలం లింగమోరిగూడెం గ్రామంలో ఆదివారం తాడి చెట్టు పైన మృతి చెందిన బుర్ర సత్తయ్య మృత దేహాన్ని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా సత్తయ్య ను తాడి చెట్టు పైన నుంచి సాహసంగా కిందకు దింపిన ఎండీ గూల్ పాషా ను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొల్లెపెల్లి మధు, ఎంపీటీసీ కొత్తూరి మధుకర్ కల్పన , ఎక్స్ చైర్మన్ బుర్ర రాజకుమార్, రాజశేఖర్, ఉడుతగూడెం సర్పంచ్ మాజీ ఆరోగ్యం, శ్రీహరి, రాకేష్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా మధిర**

యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి రహిత గా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత మధిర కోసం కృషి చేస్తామన్నారు.

# వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ను

**మర్యాదపూర్వక కలిసిన**

**-టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, హన్మకొండ కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డిని వర్దన్నపేట నియోజకవర్గం,హన్మకొండ జిల్లా గోపాలపురం 56 వ డివిజన్ కి చెందిన న్యాయవాది కందుకూరి రజినీకాంత్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి స్వీట్ తినిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,లీగల్ సెల్ ని సీనియర్ న్యాయవాదుల తో కలిసి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రములో న్యాయవాదులు ఈర మహేందర్, భార్గవ్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, మహమ్మద్ అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులను ఎర్పాటు చేయాలి.

**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం '**



**తరంగాలు/ఖమ్మం టౌన్/**

వసతి గృహాల మరమ్మతులకు నిధులు కేటాయించాలి' సంక్షేమ శాఖ కు మంత్రి నీ కేటాంచాలి అని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఈ సందర్భంగా వారు ప్రభుత్వనీ కొరినారు ' ఈరోజు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాల లో విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించి చక్కని మెనూ మరియు శుభ్రమైన వాతావరణంలో అందించాలని అదేవిధంగా వసతి గృహాలకు మరమ్మతులకు కావలసిన బడ్జెట్ను కూడా అందించాలని వారు అదనపు కలెక్టర్ ని కోరినారు అదేవిధంగా జిల్లాలో పేద నిరుపేద విద్యార్థి విద్యార్థినులకు వారికి తగిన వసతి గృహాలలో సీట్లను లను కేటాయించాలని వారికి గురుకులాల్లో కూడా సీట్లను కేటాయించాలని కలెక్టర్ ని కోరినారు 'కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు దామల సత్యం జి శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు '

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రాజ్యాంగ రక్షణ కోసం జూలై 15 నుండి కెవిపిఎస్ రాష్ట్ర సామాజిక చైతన్య తరగతులు

**-కరపత్రాల ఆవిష్కరణ కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దళితుల హక్కుల సాధన కోసం జూలై 15 16 17 తేదీలలో హనుమకొండ నగరంలో కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు తెలిపారు సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ హనుమకొండ జిల్లా స్థాయి సమావేశం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది రాష్ట్ర సామాజిక చైతన్య శిక్షణా తరగతుల కరపత్రాలను కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ 10 ఏళ్ల పాలన దళితుల పాలిట శాపంగా మారిందన్నారు.దళితులపైన 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు రాజ్యాంగం రద్దుకు అనేక రకాల కుట్రలు చేసిందన్నారు దేశ ప్రజలు ఐక్యంగా తిప్పి కొట్టడంతో తోక ముడిచిందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతుందని తద్వారా రిజర్వేషన్లను తుంగలో తొక్కి సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు కుల వివక్ష అంటరానితనాన్ని కొనసాగించడానికి బిజెపి సైద్ధాంతిక కృషి చేస్తుందన్నారు అన్ని రకాల అసమానతలను అంతం చేయడానికి కేవీపీఎస్ నిరంతరం శ్రమిస్తుందన్నారు.నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు బిజెపి పాలనకు అద్దం పడుతుందన్నారు దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళితులకు బీజేపీ అన్యాయం చేస్తుందన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతోందన్నారు దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేని పరిస్థితులు వచ్చాయన్నారు బిజెపిని బలపరచడం అంటే మతోన్మాద శక్తులను మానవ మారణ హోమాన్ని బలపరచడమేనని ఆయన చెప్పారు మతోన్మాదుల వల్ల దేశ సమైక్యతకు భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి రిజర్వేషన్లు పరిరక్షించుకోవడానికి దేశంలో వేల సంవత్సరాలుగా వేలుకొని ఉన్న కుల వ్యవస్థ దాన్ని బలపరుస్తున్న చాతుర్వర్ణ వ్యవస్థను సమూలంగా నాశనం చేయడానికి కుల నిర్మూలన దిశగా భారతదేశం పయనించడానికి సమగ్ర అవగాహన కల్పించడానికి కెవిపిఎస్ చైతన్య తరగతులు దోహదం చేస్తాయన్నారు.అనేక ప్రజా సామాజిక ఉద్యమాలకు చేయూతనిచ్చిన వరంగల్ హనుమకొండ ప్రజానీకం కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు జయప్రదానికి సంపూర్ణంగా సహకారం అందించాలని సామాజిక ఉద్యమాలను బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ మాజీ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, జిల్లా నాయకులు దూడేపాక రాజేందర్ అర్షం రాంకీ, గబ్బెట రామ్ కుమార్,గడ్డం అశోక్ కనకం కావ్య శ్రీ ,బొట్ల కుమార్, విజయ రవి, జ్యోతి,సుభద్ర పూజ కావ్య నరేష్ సదానందం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్ ఎం.ఎంప్లాయిస్ అందరిని రెగ్యులరైజ్ చేయాలి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరని రెగ్యులరైజ్ చేయాలి.సంవత్సరాల నుంచి చాలిచాలని వేతనాలు తీసుకుంటూ ప్రజల కాపాడటంలో ప్రాణాలను అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ఎన్.హెచ్ ఎం. ఉద్యోగులు అందరిని నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రామ రాజేష్ ఖన్నా అన్నారు. కరోన సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసారని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బేసిక్-పే అనగా హెచ్.ఆర్.ఏ ఒడిఏ ఒపాలసీ అమలు చేయాలని, ఎన్.హెచ్.ఎం. ప్రతి ఉద్యోగికీ సంవత్సరానికి 35 క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, మహిళా ఉద్యోగస్తులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 180 రోజుల ఇవ్వాలని, 7 నెలలు పీ.అర్.సి. బకాయిలు వెంటనే విడుదల చేయాలని వారు రామ రాజేష్ ఖన్నా ఆవేదన వ్యకం చేశారు. వెంటనే ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులు అందరిని రెగ్యులరైజేషన్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహం లను డిమాండ్ చేశారు..ఎంప్లాయిస్ అందరిని రెగ్యులరైజ్ చేయాలి డిమాండ్ చేశారు.

# బాధితులకు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పరామర్శ





తూరంగాలు వ్రపతినిదీ/జుర్ధ్నుపేట

మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బత్తిని ఉపేంద్ర పక్షవాతంతో బాధపడుతుంది. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రావుల నరసింగం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బడితేపురం వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుమారుడు బడితేపురం ఉదయ్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సాయి కుమార్, ప్రశాంత్, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి నర్సమ్మ, తాటికాయల సామెల్, పోలేపాక కొమురమ్మ ఇటీవల మృతి చెందారు .విషయం తెలుసుకున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొల్లెపెల్లి మధు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు పట్టాలు, కరెంటు మీటర్లు ఇవ్వాలి

**-బొట్ల చక్రపాణి సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

గత మూడు సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలు ఇండ్ల కిరాయి కట్టలేక ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న ప్రతి ఒక్కరికి 58 జీవో ప్రకారంగా పట్టాలు, కరెంటు మీటర్లు, మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రోజు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సిపిఎం భారీ ర్యాలీ నిర్వహించి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గంట పాటు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ... హనుమకొండ మహానగరంలో అనేక ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలలో అనేకమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి వ్యాపారం చేస్తున్నారు. ఈ భూములను భూ బకాసురుల నుండి రక్షించడం కోసం ఇల్లు లేని నిరుపేదలు, ఇండ్ల కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతున్న పేదలను సమీకరించి గత మూడు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు కనీసం ఆ సెంటర్లలో మౌలిక వసతులైన కరెంటు, మంచినీరు,రోడ్డు,మార్గదొడ్ల సౌకర్యం లేకపోయినా అక్కడే నివాసం ఉంటున్నారు.కరెంటు లేకపోవడంతో దోమలు,పాములు, తేల్లతో సహజీవనం చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే వీరందరికీ వ్యక్తిగత కరెంటు మీటర్లు ఇవ్వాలని చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎక్కడైనా నివాసమున్న, షాపు పెట్టుకున్న వారికి కరెంట్ అధికారులు మీటర్లు ఇచ్చి డబ్బులు చార్జీల రూపంలో వసూలు చేస్తారు.అలాగే ఈ పేదలకు మీటర్లు ఇచ్చి కరెంటు చార్జీలు కడతామని మీటర్లు ఇవ్వమని కరెంటు అధికారులను అడుగుతే కలెక్టర్ ఇవ్వద్దని ఆర్డర్ ఉందని చెప్తున్నారు.ఇది చాలా విడ్డూరం అని చక్రపాణి విమర్శించారు.ఇండెంట్ బాండ్ పేరుతొ గతంలో గుడిసెవాసులకు కరంటు మీటర్లు ఇచ్చారు.ఇప్పుడు కూడా అదే పద్ధతుల్లో మీటర్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే గత 15 ఏండ్ల క్రితం నుండి నివాసముంటున్న భగత్ సింగ్ నగర్, పెద్దమ్మగడ్డ, జ్యోతిబసు నగర్, సుర్జీత్ నగర్, ఎంఎన్ నగర్, ఇంజినీర్స్కాలోను, జ్యోతిరావుపూలే నగర్ తదితర కాలనీలలో గత 3 సంవత్సరాల నుండి నివాసముంటున్న గుడిసెవాసులకు జి.ఓ 58 ప్రకారం ఇండ్ల పట్టాలు, ఇచ్చి పక్క గృహాలు ఇందిరమ్మ పతకం క్రింద నిర్మించాలని ఆయన డిమాండ్ చేసారు. రాబోయే వర్షా కాలంలో కాలనీలు నీట మునగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారరు. ధర్నా అనంతరం సిపిఎం జిల్లా నాయకత్వం జిల్లా కలెక్టర్ దృష్టికి వినతిపత్రం రూపంలో తీసుకుపొగ సమస్యలను పరిశీలిస్తానని,ఎన్ పి డి సి ఎల్ అధికారులతో మాట్లాడి పరిష్కారెంచేందుకు కృషిచేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రభాకర్ రెడ్డి, యమ.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జిల్లా నాయకులు గాదె రమేష్,ఆలకుంట యాకయ్య, పెండ్యాల రవి,మంద మల్లేశం, కారు ఉపేందర్,కుక్కమూడి రవీందర్,వల్లెపు రాజు, లింగమూర్తి,నోముల కిషోర్, జంపాల రమేష్,బొట్ల కుమార్, శ్రీకాంత్,రమాదేవి, ఉమా,చంటి రవి,రాధికా,మంజుల, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జెఎసి నాయకులు కేయూ విద్యార్థి నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులందరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువలా కార్తీక్ మాట్లాడుతూ ఈ రుణమాఫీ వలన రాష్ట్రంలోని చిన్న సన్న కారు రైతులందరికీ లబ్ధి చేకూరుతుందని దీనిపట్ల రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ అంటే మాట నిలబెట్టుకునే పార్టీ అని రుణమాఫీ చేసినందుకు రైతులంతా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు.రుణమాఫీ చేసినందుకు గాను నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కేయూ విద్యార్థి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది చెయ్యని యెడల కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుగడుగునా టిఆర్ఎస్ పార్టీ నాయకులను నిలదీస్తూ వారి ఇండ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గజ్జల మల్లేశం కేయూ జేఏసీ మంద వీరస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సురాసి కృష్ణ డాక్టర్ తీగల ప్రేమ్ కుమార్ మట్టెడ కుమారస్వామి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్ కూతటి సేవాగ్ పి.అరుణ్ రెడ్డి కేయూ విద్యార్థి నాయకులు కందుల శ్రీకాంత్ సురేందర్ వంశీ సాంసంగ్ శ్యాం కుమార్ విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది

# పేద విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ...

**-లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ...**
**- ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన లోడీ సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఎస్ ఇన్నారెడ్డి..**










**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేయడం తో పాటు హెచ్ఐవి సోకిన మరియు హెచ్ఐవి బాధితుల కుటుంబాలకు చెందిన రెండు వందల నలభై మూడు మంది విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు , స్టడీ మెటీరియల్ తో పాటు న్యూట్రీషియన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఎస్.ఇన్నారెడ్డి హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సర ప్రారంభంలో పిల్లలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హెచ్ఐవితో బాధపడుతున్న పిల్లలకు పౌష్టికాహార సహాయార్థం నిత్యవసర సరుకులు గోధుమపిండి, కందిపప్పు, వంటనూనె, పల్లీలు, పెసరపప్పు, బెల్లం, పంచదార సంతూర్ సోప్ లు, మినప గుండ్లు, సెనగలు, ఇతర సరుకులు మొత్తం 18 రకాల వస్తువులు కలిపి 150 మంది పిల్లలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇదే విధంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జయప్రతాప్ రెడ్డి ,కోఆర్డినేటర్ ,ఎల్. వీరబాబు, సిస్టర్ టాస్సిన్ బాలశౌరి, నాగేశ్వరరావు,కిరణ్ రెడ్డి, ఏ.అనిత జి.శిరీష ,అర్చన, సురేష్ జి.జోష్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఉన్నప్పుడు అద్దె భవనాలు అధికారం పోయాక అభియోగాలు



**తరంగాలు-కడ్తాల్**
కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల శంకుస్థాపన చేసి దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిన విద్యార్థితుల భవిష్యత్తు గురించి ఆలోచన రానిది 10 రోజులలో పదవి ముగుస్తుందని రాజీనామాకు నా నాటకానికి తెరలేపి విద్యార్థితుల భవిష్యత్తులతో రాజకీయం చేస్తున్న కడ్తాల్ మండల జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కు గనక విద్యార్థుల భవిష్యత్తుపై చిత్తశుద్ధి ఉంటే గడిచిన 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కడ్తాల్ మండల కేంద్రంలో ఎందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయలేకపోయారో చెప్పాలని కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఏర్పడి 8 సంవత్సరాలు అద్దె భవనాలలో గడుస్తున్న విద్యార్థుల భవిష్యత్తు ఆ రోజుల్లో గుర్తుకు రానిది %దీ=వా% పార్టీ అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి అని దాదాపు 2020 న కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాల శంకుస్థాపన చేసి 2024 వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పూర్తి చేయకుండా కపట ప్రేమను చూపిస్తున్నారు అని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాంకుడవత్ రామచంద్ రనాయక్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంబాలపల్లి రామకృష్ణ గారు, మాజీ వార్డ్ నెంబర్ మంకీ శీను, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహ్మద్ ఇమ్రాన్ బాబా, విజయ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోస్ రవి, రమేష్, శ్రీను, గండికోట మహేష్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...







**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన వడ్లకొండ సాయిచరణ్ ఇటీవల అనారోగ్యంతో ... గాయాల బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదేవిధంగా 4వ వార్డు భవానికుంట తండాకు చెందిన అంగోతు కిషన్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అదే తండాకు చెందిన అంగోతు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధితుని పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మాజీ టిపిపిసి జనరల్ సెక్రటరీ మార్నెని రవీందర్ రావు, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎండి అఫ్సర్, కీమానాయక్, సారంగపాని, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షుడు తీగల రాకేష్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు కొండేటి బాలకృష్ణ, జక్కీ గోపాల్, సాయికుమార్ ,శ్రీలత తో మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి

**-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వెల్దండ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**



**తరంగాలు-వెల్దండ**
ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని , అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ లో తనిఖీ చేసి పాఠ్యపుస్తకాలు టై, బెల్టు యూనిఫాం లాంటివి అమ్ముతున్న స్కూల్స్ పై, ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఏణూఖ% రాష్ట్ర నాయకులు సంతోష్,గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి పీటలు ఎక్కబోతున్న మలయాళ బ్యూటీ.?



మలయాళ బ్యూటీ నివేతా థామస్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. జెంటిల్‌మెన్, నిన్నుకోరి, బ్రోచేవారేవురా, పవన్ కళ్యాన్ బ్రో వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక అప్పుడెప్పుడో శాకిని డాకిని అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ ఆ తర్వాత ఏ సినిమాను ఒప్పుకోలేదు. అయితే నివేతా పెట్టిన ఒక పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నివేతా థామస్ కొన్ని రోజులుగా సోషల్ మీడియా దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు ప్రతిది పోస్ట్ చేసే ఈ భామ కొన్ని రోజులు అసలే కనిపించకుండా పోయింది. ఇదిలావుంటే తాజాగా ఎక్స్ వేదికగా ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. చాలా కాలం గడిచింది కానీ.. చివరిగా అంటూ లవ్ ఎమోజీని జత చేసింది. ఇక ఈ పోస్ట్ చూసిన కొందరు నెటిజన్లు నివేతా పెళ్లి చేసుకోబోతుంది అంటూ కామెంట్లు పెదుతుండగా.. మరికొందరు మూవీ అప్‌డేట్ అయ్యింటుందని కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై నివేతా క్లారిటీ ఇవ్వవలసి ఉంది.




# మరోమారు పోలీస్ ఆఫీసర్‌గా విజయశాంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్నది. ఈ మూవీలో అలనాటి స్టార్ హీరోయిన్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. వైజయంతీ ఐపీఎస్‌గా ఆమె ఇందులో కనిపించనున్నారు. సోమవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకు పౌరుషం వస్తుంది.. తనే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్ రామ్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సయీ మంజ్రేకర్ కథానాయిక

# అచ్చుగుద్దినట్టు అలనాటి హీరోయిన్ లా ఎట్రాక్ట్ చేస్తున్న సంయుక్త..

టాలీవుడ్ ఇండస్ట్రీలో గోల్డెన్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది హీరోయిన్ సంయుక్త మీనన్. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నటించిన చిత్రాలన్ని బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి మొదటిగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీతో సెకండ్ హీరోయిన్?గా టాలీవుడ్‌కు పరిచయమైంది సంయుక్త ప్రస్తుతం వరుసగా విజయాలను అందుకుంటూ తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ బ్యూటీకి మాత్రం మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు ఆఫర్స్ రాలేదా ? లేదా అవకాశాలను వదిలేసుకుంటుందా ? అనేది మాత్రం తెలియరాలేదు. చివరిసారిగా నందమూరి కళ్యాణ్ రామ్ నటించిన డెవిల్ చిత్రంలో కనిపించింది ఆ తర్వాత మరో సినిమా చేయలేదు. కానీ మలయాళంలో వరుస ప్రాజెక్ట్స్ చేస్తూ బిజీగా ఉంటుంది సంయుక్త.యూత్‌లో ఈమెకు మస్త్ క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే ఇదిలా అంటే.. తాజాగా ఈ వయ్యారిభామ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట బాగా వైరలవుతుంది. బ్లాక్ అండ్ వైట్లో యూత్ ని బాగా అట్రాక్ట్ చేస్తుంది ఈ సొగసరి.



# అభిమానికి హీరో నాగార్జున క్షమాపణలు.. ఇకపై అలా జరగదంటూ..



అభిమాన హీరోలతో ఒక్కసారైనా మాట్లాడాలని, ఫొటో దిగాలని అభిమానులు ఉవ్విళ్లూరుతుంటారు. అనుకోని సందర్భాల్లో తమ హీరో ఎదురు పడితే వారిఆనందానికి అవధులుండవు. అదే క్షణంలో వారిని కలిసేందుకు భద్రతను సైతం లెక్కచేయకుండా సాహసాలు చేస్తుంటారు. కొన్నిసార్లు అభిమానుల ఉత్సాహాన్ని చూసి సెలబ్రిటీలే దగ్గరికి వెళ్లి మరీ సెల్ఫీలు దిగుతుంటారు. కానీ చాలా సందర్భాల్లో సెక్యూరిటీ సిబ్బంది చేతిలో అభిమానులకు భంగపాటు తప్పదు. ఇలాంటివన్నీ ఎక్కువగా ప్రయాణాల్లోనే జరుగుతుంటాయి. తాజాగా అగ్రహీరో అక్కినేని నాగార్జున విషయంలోనూ ఇలాంటి సంఘటనే జరిగింది. దీంతో ఆయన ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వస్తున్న నాగార్జునను చూసిన ఓ అభిమాని, ఆయనను కలిసేందుకు ముందుకు దూసుకువచ్చాడు. అయితే క్షణాల్లో అలర్టయిన సెక్యూరిటీ సిబ్బంది ఒకరు సదరు వ్యక్తిని పక్కకు లాగేశాడు. ఆ సమయంలో ఈ విషయం నాగార్జున దృష్టికి వచ్చినట్లు వీడియోలో కనిపించలేదు. ఈ ఘటనకు సంబంధించి ఓ వ్యక్తి ఎక్స్(ట్విటర్)లో పోస్టు చేశాడు. దీంతో నాగార్జున స్పందించారు. ఈ ఘటన నా దృష్టికి వచ్చింది. ఇలాంటిది జరిగి ఉండాల్సింది కాదు. సదరు వ్యక్తికి నేను క్షమాపణలు చెబుతున్నా. ఇలాంటివి మళ్లీ జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటాను అంటూ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**